



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబర్ 11, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


- బిల్లుకు రేపు ఆమోదం
- తెలుపనున్న కేంద్ర క్యాబినెట్.. అనంతరం పార్లమెంటుకు..
- ఏకాభిప్రాయం కోసం జేపీసీకి అప్పగించే అవకాశం
- దాని ద్వారానే జమిలిపై ప్రజాభిప్రాయ సేకరణ
- జమిలి కోసం రాజ్యాంగానికి ఆరు సవరణలు
- కొన్ని సవరణలకు 2/3 మెజారిటీ అవసరం
- విపక్షం పరోక్ష సహకారం లేకుండా అసాధ్యం
- జేపీసీతో కొన్ని పార్టీలనైనా ఒప్పించాలని వ్యూహం

# జమిలికి సై



న్యూఢిల్లీ, డిసెంబరు 10 : దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు ఉద్దేశించిన బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిపే రాజ్యాంగ సవరణ బిల్లును శీతాకాల సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని నిర్ణయించామని, గురువారం కేంద్ర క్యాబినెట్‌లో ఈ బిల్లును ఆమోదించవచ్చని అధికార వర్గాలు వెల్లడించాయి. క్యాబినెట్ సమావేశం సాధారణంగా బుధవారం జరగాల్సి ఉండగా ఈసారి గురువారానికి వాయిదా వేశారు. బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన సంయుక్త కమిటీకి(జేపీసీ) నివేదిస్తారని, వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందుతుందని అధికార వర్గాలు తెలిపాయి ఈ మధ్య కాలంలో జేపీసీ వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లను సంప్రదిస్తుందన్నారు. బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రాలకు పంపుతారని, సగానికిపైగా అసెంబ్లీలు ఆమోదించిన తర్వాత అది చట్టరూపం పొందుతుందని అధికార వర్గాలు తెలిపాయి. కాగా, జమిలి ఎన్నికలపై గత ఏడాది సెప్టెంబరులో ఏర్పాటైన రాంనాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదించింది. కోవింద్ కమిటీకి 47 రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు తెలిపాయి. 32 పార్టీలు జమిలి ఎన్నికలను సమర్థించాయి. బీజేపీ, బీజేడీ, జేడీయూ, శివసేన వీటిలో ఉన్నాయి. వనరులు ఆదా కావడం, సామాజిక సామరస్యాన్ని కాపాడడం, ఏకకాలంలో దేశం అభివృద్ధి జరగడం దీనివల్ల సాధ్యపడతాయని అవి భావించాయి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలను ఏకకాలంలో నిర్వహించేందుకు రాజ్యాంగంలోని 83, 172 అధికరణలను సవరించాలని కమిటీ సూచించింది. దీనివల్ల రాష్ట్రపతి, గవర్నర్ రద్దు చేస్తే తప్ప లోక్‌సభ, అసెంబ్లీల పదవీకాలం అయిదేళ్లు స్థిరంగా ఉంటుందని కమిటీ భావించింది. బీజేపీ ఈ ఏడాది జరిగిన



లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో జమిలి ఎన్నికలను ప్రవేశపెడతామని ప్రజలకు హామీ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇదే అంశాన్ని పదేపదే ప్రస్తావించారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఎంఐఎంతో పాటు అనేక పార్టీలు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి. విషయాన్ని జేపీసీకి నివేదించి ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి జేపీసీ ఏర్పాటయితే దాని ద్వారా అన్ని పార్టీల ప్రతినిధులు, మేధావులు, సామాన్యుల అభిప్రాయాలను కూడా సేకరించడానికి అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం ఉన్న ఎన్నికల విధానాన్ని మార్చడం భారీ సవాళ్లతో కూడుకున్న వ్యవహారం కావడంతో ఏకాభిప్రాయ సాధన తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు ఆమోదం పొందితే ఎప్పుడు ఎన్నికలు జరుగుతాన్న విషయం చర్చ జరుగుతోంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది కనుక 2029 వరకు ఈ ఎన్నికలకు సన్నద్ధం కావచ్చని

(మిగతా 2వ పేజీలో)



# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాసం

## దేశ చరిత్రలోనే మొదటిసారి..

## తీర్మానంపై 60 మంది 'ఇండియా' ఎంపీల సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆయనపై రాజ్యసభలో విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాయి. చైర్మన్‌పై ఇంతటి తీవ్ర చర్యకు ఎంపీలు దిగడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని చెబుతున్నారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆర్‌జేడీ, టీఎంసీ, డీఎంకే, సీపీఐ, సీపీఎం, జేఎంఎం, ఆప్ తదితర పార్టీలకు చెందిన 60 మంది ఎంపీలు దానిపై సంతకాలు చేశారు. కాంగ్రెస్ ఎంపీలు జైరాం రమేశ్, సయ్యద్ నాసిర్ హుస్సేన్ సదరు తీర్మానాన్ని మంగళవారం రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీకి అందజేశారు. అయితే కాంగ్రెస్

(మిగతా 2వ పేజీలో)

# బహుజన తల్లికి బంగారం ఉండొద్దా?

- జీవోలతో తెలంగాణ తల్లిని మారుస్తరా?
- తల్లిని బీదగా ఉండాలని కోరుకుంటరా?
- కాంగ్రెస్ తల్లి కాళ్ల కింద ఉద్యమ పిడికిళ్లా?
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్ర
- కొండారెడ్డిపల్లి అయినా.. కొడంగలైనా రుణమాఫీ మొత్తం పూర్తయినట్టు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకొంటా..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్



# రాహుల్ గాంధీతో సీతక్క భేటీ

తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై చర్చ

ఎంపీ ప్రియాంకకు మంత్రి శుభాకాంక్షలు



# ఏఐలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

సిలికాన్ సిటీనే హైదరాబాద్‌కు రప్పిస్తాం

పరిశోధన, అభివృద్ధి రంగాలకు అనువైన ప్రదేశం: మంత్రి దుద్దిళ్ల






# మోహన్‌బాబు X మనోజ్

## జల్‌పల్లిలోని నివాసం వద్ద ఉద్రిక్తత.. భార్యతో కలిసి వెళ్లిన మనోజ్.. లోపలికి

- రానివ్వని మోహన్‌బాబు, సెక్యూరిటీ.. గేట్లు బద్దలు కొట్టుకొని వెళ్లిన కుమారుడు
- ఆగ్రహంతో ఊగిపోయిన తండ్రి.. ఘటనను చిత్రీకరిస్తున్న మీడియాపై దాడి
- మైకు లాక్కొని కొట్టిన మోహన్‌బాబు.. ఒక జర్నలిస్టుకు ఫ్రాక్చర్.. పలువురికి గాయాలు
- జర్నలిస్టు సంఘాల ఆగ్రహం.. చర్యలకు డిమాండ్.. మోహన్‌బాబు లైసెన్స్‌డ్ తుపాకీ సీజ్
- నేడు విచారణకు రావాలని నోటీసులు.. ఆస్పత్రిలో చేరిన సీనియర్ నటుడు
- మనోజ్.. నా గుండెలపై తన్నావ్.. కుమారుడిని ఉద్దేశించి మోహన్‌బాబు ఆడియో

## పోడు రైతుల సాగుకు

# సౌర విద్యుత్తు

### ప్రజావాణిని నిరంతరం కొనసాగిస్తాం: భట్టి విక్రమార్క



హైదరాబాద్, డిసెంబరు 10 : అటవీ హక్కుల గుర్తింపు చట్టం(రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్–2006) ప్రకారం పట్టాలు పొందిన పోడు రైతుల సాగుకు సౌర విద్యుత్తు(సోలార్ పవర్) ను అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రతి వ్యవసాయ పంపుసెట్‌కు కరెంటు ఇవ్వ దాని కి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజావాణిని ప్రా రంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆయన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. పోడు రైతు లకు సౌర విద్యుత్తును అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలు, ఇబ్బందులను నేరుగా చెప్పుకోవడానికి ప్రభుత్వం ప్రజావాణిని ఏర్పాటు చేసిం దన్నారు. ఎన్ని ఇబ్బం దులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని నిరంతరంగా కొన సాగిస్తామని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖా స్తునూ కంప్యూటరైజ్ చేసి, సంబంధిత అధికా రులకు పంం ి స్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పదేళ్ల పాటు అది ,కారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజల ఆశలు, ఆకాం క్షలను నెర వేర్చకపోగా రాష్ట్రాన్ని 70 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లిందని ఆ యన విమర్శించారు. కాగా, ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహి ంచిన ప్రజావాణికి మొత్తం 424 దరఖాస్తులు వచ్చాయి.

# రాహుల్ గాంధీతో సీతక్క భేటీ

### తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై చర్చ

### ఎంపీ ప్రియాంకకు మంత్రి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమావేశమయ్యారు. మంగళవారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీని కలిసి రాష్ట్ర రాజకీయాలు, ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై సీతక్క రాహుల్ గాంధీకి వివరించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే చేసి చూపించామని చెప్పారు. ప్రజాపాలన విజయోత్సవాలు ఎలా జరిగాయి? ప్రజల స్పందన ఎలా ఉంది? వంటి విషయాలను రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. జన గణన కార్యక్రమ వివరాలపైనా ఆరా తీశారు. సీతక్క మంత్రిగా ఉన్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల పనితీరుపై రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. అనంతరం పార్లమెంట్ ఆవరణలోనే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీని సీతక్క కలిశారు. ఇటీవలే ప్రియాంక వయనాడ్ ఎంపీగా గెలిచినందున శుభాకాంక్షలు తెలిపారు.

# ఏఐలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

### సిలికాన్ సిటీనే హైదరాబాద్‌కు రప్పిస్తాం

### పరిశోధన, అభివృద్ధి రంగాలకు అనువైన ప్రదేశం: మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్, ఘట్‌కేసర్, డిసెంబరు 10 : మౌలిక వసతులు, ప్రతిభావంతులైన మానవ వనరులు సమృద్ధిగా అందుబాటులో ఉన్న హైదరాబాద్ నగరాన్ని కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో ప్రపంచ గమ్యస్థానంగా అభివృద్ధి చేయగలిగామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూఎస్ఐబీసీ), తెలంగాణ రాష్ట్రం మధ్య మంగళవారం సచివాలయంలో జరిగిన ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామ్య కార్యక్రమంలో భాగంగా ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచంలోని దిగ్గజ ఐటీ, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ జీసీసీలు ఇక్కడ ఉన్నాయని, భవిష్యత్తులో సిలికాన్ సిటీనే హైదరాబాద్‌కు రప్పించాలన్న సంకల్పం తమకుందని వివరించారు. ఇక్కడ పరిశోధన, అభివృద్ధి రంగాలకు కూడా అనువైన వాతావరణం ఉందని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడంలో హైదరాబాద్‌ను భాగస్వామిగా చేయాలని కోరారు. ఏఐ రంగంలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉండేందుకు 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏరో స్పేస్, డిఫెన్స్, విద్యుత్తు, బ్యాంకింగ్, పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించి హైదరాబాద్‌లో అత్యంత అనుకూల వాతావరణం నెలకొల్పామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, యుఎస్ఐబీసీ ఎండీ రాహుల్ శర్మ, సీనియర్ డైరెక్టర్ ఆదిత్య కౌషిక్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య**

రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మునిసిపాలిటీ కొండాపూర్‌లో హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్(హెచ్ఏఎల్) ఆధ్వర్యంలో రూ.7.94 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఐటీఐ మహిళా కళాశాల ప్రారంభోత్సవం, ఘట్‌కేసర్‌లోని గురుకుల కళాశాలలో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.




# బహుజన తల్లికి బంగారం ఉండొద్దా?

హైదరాబాద్, డిసెంబర్ 10 : సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో 100 శాతం రుణమాఫీ అయినట్టు రైతులు చెప్తే తాను రాజకీయాలు వదిలేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో గాని, సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గాని మీడియా వెళ్లి రైతులను కలిసి వివరాలు సేకరించాలని, వందశాతం పూర్తయితే తాను రాజకీయాల నుంచి తప్పుకొంటానని స్పష్టంచేశారు. ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. అలవికాని హామీలు ఇచ్చి.. అరకొర రుణమాఫీ చేసి వందశాతం పూర్తయినట్టు గొప్పలు చెప్పుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు సున్నా మార్కులు కూడా రావని, చరిత్రలో అసమర్థ సీఎంగా ఆయన మిగిలిపోతారని ఎద్దేవాచేశా రు. ప్రభుత్వాన్ని నడపే సత్తా లేకనే బీఆర్ఎస్ చేసిన పనులను తమ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద గూగుల్ క్యాంపస్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌కు తీసుకొస్తే, రేవంత్‌రెడ్డి మాత్రం గూగుల్‌ను తామే తీసుకొచ్చామని చెప్పుకొంటున్నారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు అప్పటి ప్రభుత్వం నిర్మించిన ఎస్టీపీలను ప్రారంభించి తామే కట్టినట్టు చెప్పుకొంటున్నారని ఆక్షేపించారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ తరహాలో రేవంత్‌రెడ్డి మాటలకు బదులిస్తామని స్పష్టంచేశారు. ఢిల్లీలో అదానీ-మోదీ దోస్తీపై రాహుల్ గాం ధీ నిరసన తెలుపుతుంటే, తెలంగాణలో రేవంత్‌రెడ్డి అదానీతో వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ మాటను రేవంత్‌రెడ్డి లెక్కచేయడం లేదని చెప్పారు. మంగళవారం ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

**ఏ తల్లికీ లేని జీవో తెలంగాణ తల్లికా?**

'జీవోలతో తల్లి రూపాన్ని మారుస్తారా? భరతమాత, తెలుగుతల్లి, కన్నడతల్లిని ఆవిష్కరించినప్పుడు ఏ జీవో జారీ చేశారు? ఏ తల్లికీ లేని జీవో తెలంగాణ తల్లికి ఎలా వర్తిస్తుంది?' అని కేటీఆర్ నిలదీశారు. 20 ఏండ్లుగా ప్రతి పల్లెలో తెలంగాణ తల్లిని ప్రజలు నిలుపుకొన్నారని, ప్రజల గుండెల్లో ముద్రించుకున్న తెలంగాణ తల్లి రూపాన్ని జీవోలతో చెరిపేస్తారా? అని ప్రశ్నించారు. అమరవీరుల స్మారకమైన అమరజ్యోతి ప్రాంగణంలో తెలంగాణ తల్లిని కేసీఆర్ అధికారికంగా ఆవిష్కరించారని కేటీఆర్ స్పష్టంచేశారు. సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాగణంలో హరీశ్‌రావు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి రూపు రేఖలను మార్చి రాష్ట్ర అస్తిత్వాన్ని మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ తల్లిని, రాజీవ్ విగ్రహాన్ని రాచమర్యాదలతో గాంధీభవన్‌కు తరలిస్తామని చెప్పారు.

# మోహన్‌బాబు × మనోజ్



ఫిల్మ్‌నగర్ పోలీసులు మోహన్‌బాబు, మనోజ్ లైసెన్స్ గన్‌లను స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బుధవారం విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ మోహన్‌బాబుకు రాచకొండ సీపీ నోటీసులు జారీ చేశారు. మోహన్‌బాబు నివాసం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు మోహన్‌బాబు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకుముందు తన కుమారుడు మనోజ్‌ను ఉద్దేశించి మోహన్‌బాబు ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. అందులో.. మనోజ్ ప్రవర్తనను తీవ్రంగా తప్పుబట్టారు. భార్య మాటలు విని తప్పుదారి పట్టావంటూ మనోజ్‌ను నిందించారు. ఇంట్లోకి వచ్చే అధికారం, హక్కు మనోజ్‌కు లేవని, తన కష్టార్జితమైన ఆస్తిని తనకు ఇష్టంవచ్చిన వారికి రాసిస్తానని పేర్కొన్నారు.

**మనోజ్‌ను ఇంటి నుంచి వెళ్లగొట్టిన విష్ణు బౌన్సర్లు?**

మోహన్‌బాబు పెద్ద కుమారుడు విష్ణు దుబాయ్ నుంచి మంగళవారం ఉదయం హైదరాబాద్‌కు రావడంతో అప్పటిదాకా ఉన్న వివాదం కాస్తా పెద్దదైంది. జల్‌పల్లిలోని నివాసానికి చేరుకున్న విష్ణు.. వస్తూనే తన బౌన్సర్‌లు, తన తండ్రి మోహన్‌బాబు సెక్యూరిటీ సిబ్బందితో కలిసి మనోజ్ బౌన్సర్లను బయటకు వెళ్లగొట్టినట్లు తెలిసింది. ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారంటూ బౌన్సర్‌లను ఆయన కొట్టినట్లు సమాచారం. ఈ క్రమంలో విష్ణు, మనోజ్ బౌన్సర్ల మధ్య గొడవ జరిగింది. దాంతో కాసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆ తర్వాత మనోజ్‌ను ఆయన భార్య మౌనికను ఇంటి నుంచి బయటకు పంపినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనోజ్ దంపతులు తెలంగాణ అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ అభ్యర్థించారు. తిరిగి రాత్రి 7 గంటల సమయంలో వారు నివాసానికి చేరుకున్నారు. అయితే మనోజ్ దంపతులను ఇంట్లోకి రానివ్వకుండా మోహన్‌బాబు సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకొని గేట్లు మూసివేశారు. దాంతో ఆగ్రహానికి గురైన మనోజ్.. గేట్లు బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు. ఇంట్లో తన పిల్లలు ఉన్నారని, వారి కోసం వచ్చానని చెప్పినా సెక్యూరిటీ సిబ్బంది పట్టించుకోలేదు. దాంతో కాసేపు కారులో వేచి చూసిన మనోజ్.. గేట్లను బద్దలు కొట్టుకొని ఇంట్లోకి ప్రవేశించారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. లోపలికి వెళ్లిన మనోజ్‌ను సెక్యూరిటీ సిబ్బందితోపాటు మోహన్‌బాబు అడ్డుకున్నారు. అనంతరం మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు వచ్చారు.

**మీడియాపై మోహన్‌బాబు దాడి..**

మోహన్‌బాబు నివాసం వద్ద గొడవ జరుగుతున్న విషయం తెలుసుకున్న పహాడీషరీఫ్ పోలీసులు సుమారు 50 మంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అదే సమయంలో ఇంట్లోంచి గేటు వద్దకు చేరుకున్న మోహన్‌బాబు.. అక్కడ జరుగుతున్న పరిణామాలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిదులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. లోగోలను లాక్కొని కోపంతో ఊగిపోతూ విరుచుకుపడ్డారు. ఈ హఠాత్పరిణామంతో ఒకరిద్దరు కెమెరామెన్‌లు కిందపడ్డారు. దాడిలో ఓ ప్రతినిధికి తల భాగంలో ఫ్రాక్చర్ అయినట్లు తెలిసింది. ఇంత జరుగుతున్నా.. అక్కడ ఉన్న పోలీసులు మోహన్‌బాబును అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. తాను 70 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్‌ను అని, తనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరిన మోహన్‌బాబు.. వారి ఎదుటే మీడియాపై దాడి చేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దాడి ఘటనను జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. మోహన్‌బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్ చేశాయి. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశాయి. మరోవైపు అయ్యప్ప మాలధారణలో ఉన్న మీడియా ప్రతినిధిని మోహన్‌బాబు కొట్టడంపై అయ్యప్ప భక్తులు మండిపడినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. మోహన్‌బాబు ఇంట్లో ఉన్న లైసెన్స్‌డ్ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారు: మనోజ్**

భార్యా పిల్లలతో ఇంటి నుంచి బయటకు వచ్చాక మనోజ్ మీడియాతో మాట్లాడారు. తన పోరాటం డబ్బు కోసమో, ఆస్తుల కోసమో కాదని, ఆత్మగౌరవం కోసమని అన్నారు. తన భార్య పిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తాను పోలీసస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే.. ఇంటికి వచ్చి అన్ని వివరాలు తెలుసుకున్న ఎస్సై.. రక్షణ కల్పిస్తానని చెప్పి పారిపోయారని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే తన మనుషులను బెదిరించి భయపెట్టి బయటకు వెళ్లగొట్టారని తెలిపారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు సోమవారం రాత్రే తన ఇంట్లో జరుగుతున్న గొడవను మనోజ్ తన ట్విటర్ (ఎక్స్) ఖాతాలో వివరించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ఉప ముఖ్యమంత్రులు, తెలంగాణ డీజీపీకి ట్యాగ్ చేశారు. ఇదిలా ఉండగా.. మూడు రోజులుగా మోహన్‌బాబు ఇంటి వద్ద ఇంత రచ్చ జరుగుతూ.. ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నా.. పోలీసులు పట్టించుకోలేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జమిలికి సై



రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. పరిస్థితులను బట్టి ఈ ఎన్నికల ప్రక్రియను ముందుకు జరపవచ్చునని కూడా చర్చ జరుగుతోంది.

**మహారాష్ట్ర విజయం తర్వాత**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జమిలి ఎన్నికల గురించి గట్టిగా చెప్పినప్పటికీ ఫలితాలు వచ్చిన తర్వాత బీజేపీ ఈ హామీపై కొన్ని నెలలు చప్పుడు చేయలేదు. కేంద్రంలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయలేక మిత్రపక్షాల మీద ఆధారపడే పరిస్థితి ఉండటం, హరియాణా, మహారాష్ట్రలలో లోక్‌సభ ఎన్నికల్లో దెబ్బతిన్న నేపథ్యంలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి ప్రభుత్వం ఏర్పాటు చేయడమన్నది అనుమానాస్పదం కావడంతో నిజంగానే జమిలి సద్దుమణిగింది. అయితే, మహారాష్ట్ర, హరియాణాల్లో బీజేపీ తిరుగులేని విజయాలు సాధించడం, కాంగ్రెస్ ఆత్మరక్షణలో పడటం, ఎన్డీయే మిత్రపక్షాలన్నీ జమిలి విషయంలో బీజేపీకి దన్నుగా నిలబడిన నేపథ్యంలో సవరణలను ముందుకు తీసుకెళ్లగలమని అధికారపక్షం భావిస్తోంది. ఇప్పుడు సగం రాష్ట్రాల్లో బిల్లును ఆమోదించుకోవడం ఎన్డీయేకు సమస్య కాదు.

**ఒకేసారి అసెంబ్లీ ఎన్నికలు పెట్టలేని కమిషన్**

ప్రస్తుతం పలు దఫాలుగా ఎన్నికలు జరుగుతుండడంతో సమయం, ధనం వృథా అవుతోందని ప్రభుత్వం భావిస్తోంది. దానికితోడు ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి పనులు చేపట్టడంలో సమస్యలు వస్తున్నాయని అంటోంది. అందువల్ల అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఇది ఆచరణ సాధ్యం కాదని ప్రతిపక్షాలు అంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలనే ఎలక్షన్ కమిషన్ విడతల వారీగా జరుపుతోందని, అలాంటప్పుడు అన్నింటిని ఒకేసారి ఎలా జరపగలుగుతుందని ప్రశ్నిస్తున్నాయి. ఇది అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకమని కూడా వాదిస్తున్నాయి.

**బలాబలాలు చూస్తే**

ఒకే దేశం-ఒకే ఎన్నిక నిర్వహించాలంటే ముందుగా రాజ్యాంగానికి ఆరు సవరణలు చేపట్టాల్సి ఉంది. ఇందుకు ఆరు బిల్లులు ప్రవేశపెట్టాల్సి ఉంది. వీటిని పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీతో ఆమోదించాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంటులో ఎన్డీఏకు సాధారణ మెజార్టీ ఉందే తప్ప 2/3 మెజార్టీ లేదు. రాజ్యసభలో 245 సీట్లు ఉండగా, ఎన్డీఏ బలం 112 మాత్రమే. ప్రతిపక్షాలకు 85 సీట్లు ఉన్నాయి. రాజ్యాంగ సవరణ బిల్లులో ఆమోదం పొందాలంటే 164 ఓట్ల అవసరం ఉంది. లోక్‌సభలో మొత్తం 545 స్థానాలు ఉండగా ఎన్డీఏకు 292 సీట్లే ఉన్నాయి. 2/3 మెజార్టీ అంటే 364 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. ఇక్కడ చిన్న మెలిక కూడా ఉంది. మొత్తం సభ్యులను పరిగణనలోకి తీసుకోకుండా.. సభకు హాజరయి, ఓటు వేసిన వారిలో 2/3 శాతం మెజార్టీ సరిపోతుందన్న నిబంధన ఉండడంతో చివరి నిమిషంలో అనూహ్యమైన పరిణామాలకు కూడా అవకాశం ఉంటుంది.

# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాసం

పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఇతర పార్టీల పార్లమెంటరీ నేతలు ఈ తీర్మానంపై సంతకాలు చేయలేదు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నందున కాంగ్రెస్ అగ్రనేతలు సంతకాలు పెట్టలేదని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు స్పష్టం చేశారు. మరోవైపు.. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మంగళవారం కూడా ఎలాంటి కార్యకలాపాలు జరుగలేదు. ఉభయసభల్లోనూ పెద్దఎత్తున గందరగోళం చెలరేగింది. పారిశ్రామికవేత్త అదానీపై అమెరికాలో చార్జిషీటు, ఆయనతో ప్రధాని మోదీ సంబంధాలపై చర్చకు కాంగ్రెస్ యథాప్రకారం పట్టుబట్టింది. బీజేపీ ఎదురుదాడికి దిగింది. అమెరికా ఇండస్ట్రియలిస్ట్, భారత వ్యతిరేకి జార్జి సొరోసతో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి లింకులున్నాయని.. ఆ పార్టీ దేశద్రోహానికి పాల్పడుతోందని.. ఈ అంశంపై చర్చించాలని డిమాండ్ చేసింది. పరస్పర ఆరోపణలు, నినాదాలతో ఉభయసభలూ అట్టుడికాయి. దీంతో ఎలాంటి కార్యకలాపాల్లేకుండానే సభలు బుధవారానికి వాయిదాపడ్డాయి. కాగా.. దన్‌ఖడ్ ఎగువ సభలో అధికార కూటమికి అనుకూలంగా అత్యంత పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ఆయనపై ఇండియా కూటమి అవిశ్వాసం ప్రతిపాదించిందని 'ఎక్స్'లో తెలిపారు. ధన్‌ఖడ్‌తో పలు అంశాలపై విపక్ష ఎంపీలకు విభేదాలు ఉన్నాయి. తమపై దాడికి అధికార పక్షానికి ఎక్కువ అవకాశాలు ఇస్తున్నారని వారు గుర్రుగా ఉన్నారు. గత ఆగస్టులోనే అవిశ్వాసం పెట్టాలనుకున్నా ఆయనకు మరో అవకాశం ఇవ్వాలని భావించారు. తాజా సమావేశాల్లో సొరోస-సోనియా లింకులపై చర్చకు బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసులను తిరస్కరించిన చైర్మన్.. తిరిగి ఆ అంశాన్ని జీరో అవర్‌లో ప్రస్తావించేందుకు అనుమతివ్వడంతో కాంగ్రెస్ ఎంపీలు మండిపడ్డారు. దీంతో ఆయనపై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు. ఇతర ఇండియా కూటమి ఎంపీలు కూడా మద్దతిచ్చారు. రాజ్యాంగంలోని 67 (బీ), 92, 100వ అధికరణల ప్రకారం.. రాజ్యసభ చైర్మన్‌ను తొలగించాలంటే తొలుత సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి. ఓటింగ్ రోజు హాజరైన సభ్యుల్లో సగం మంది కంటే ఒకరు ఎక్కువగా దానికి అనుకూలంగా ఓటు వేయాల్సి ఉంటుంది. అప్పుడే ఆయన్ను తొలగించడం సాధ్యపడుతుంది. రాజ్యసభ చైర్మన్ ఉపరాష్ట్రపతి కూడా కావడంతో లోక్‌సభలోనూ తీర్మానం ఆమోదం పొందాల్సి ఉంటుంది. కాగా..ఈ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానంపై చర్చకు సాంకేతికంగా వీలుపడదని.. 14 రోజుల ముందు తీర్మానానికి నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని.. ఇంకో 8 రోజుల్లో శీతాకాల సమావేశాలు ముగియనున్నాయని రాజ్యసభ సచివాలయం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే రాజ్యసభలో ఎన్డీఏకి పూర్తి మెజారిటీ ఉందని.. ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు వ్యాఖ్యానించారు. 'రాజ్యసభ చైర్మన్ మనకు మార్గదర్శి. సభ సజావుగా నడిచేందుకు ఆయన చెప్పేది అందరూ వినాలి. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎల్లప్పుడూ చైర్మన్‌ను అవమానిస్తుంటాయి' అని ధ్వజమెత్తారు. విపక్షాలకు రాజ్యాంగ నియమాలు తెలియవని.. ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టరాదని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ అన్నారు. 67(బీ) అధికరణ ప్రకారం అభిశంసన తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పారు. ధన్‌ఖడ్‌పై ఒత్తిడి తేవడానికి విపక్షం ప్రయత్నిస్తోందన్నారు. టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం ఆమోదానికి తగిన సంఖ్యాబలం తమకు లేదని.. కానీ ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం పోరాడేందుకు బలమైన సందేశంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏ వ్యక్తిపైనా తమకు ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు.

**అదానీ-మోదీ సంచులతో నిరసన**

కాంగ్రెస్, ఇతర ఇండియా కూటమి ఎంపీలు మంగళవారం పార్లమెంటు ప్రాంగణంలో వినూత్నంగా నల్ల జోలెలు ధరించి నిరసనకు దిగారు. ఆ సంచులకు ఓవైపు అదానీ, మోదీ చిత్రాలు.. ఇంకోవైపు 'అదానీ-మోదీ భాయ్ భాయ్' అన్న నినాదం ముద్రించారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ వాద్రా సహా కాంగ్రెస్, డీఎంకే, జేఎంఎం, వామపక్ష ఎంపీలు మకరద్వారం మెట్ల ముందు నిరసన చేపట్టారు. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు రాహుల్ కాంగ్రెస్ ఎంపీలతో పార్లమెంటు ప్రాంగణంలో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై సమీక్షించారు. పార్లమెంటు సమావేశాలు మొదలైనప్పటి నుంచి సభల లోపలే గాక వెలుపల కూడా ఇండియా కూటమి నిరసనలు చేపడుతున్న సంగతి తెలిసిందే.

# ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

## రామకృష్ణ ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేట జిల్లాలో జరగనున్నాయి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ, ప్రభుత్వాలు మారిన ప్రభుత్వాల తీరు మారలేదు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు తీరలేదు అని విమర్శించారు. వ్యవస్థా పరివర్తనం ఎజెండాతో ఈ యొక్క 43వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని తెలియజేశారు. ప్రభుత్వంలో విద్యార్థులకు నిరుద్యోగులకు తీరని అన్యాయాలు జరిగాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల కే తప్ప అమలుకు నోచుకోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వము ప్రజా పాలన విజయవంతంగా సంవత్సరం గడిచిందని, విజయోత్సవాలు చేసుకోవడమే కాదు విద్యార్థులకు, నిరుద్యోగులకు సమాజంలో ఉన్న సమస్యల పట్ల నిరంతరం యువత బానిసగా మారుతున్న డ్రగ్స్ మత్తు మాదక ద్రవ్యాల పట్ల నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాబట్టి గత ప్రభుత్వం వలె ఈ ప్రభుత్వం విఫలమైందని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేని చేతగాని ప్రభుత్వమని సిగ్గుచేటని ఆరోపించారు. సిద్దిపేటలో జరగబోయే రాష్ట్ర మహాసభలలో విద్యారంగ సమస్యలు సమాజంలో నెలకొన్న సమస్యల పట్ల తీర్మానాలు చేయడం జరుగుతుందని, అందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి పాల్గొని విద్యారంగంలో చేయాల్సిన మార్పుల గురించి మాట్లాడటం జరుగుతుంది. కావున ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ పాల్గొనాలని, సిద్దిపేటలో జరిగే ఈ రాష్ట్ర 43 మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాజు, జోనల్ ఇన్చార్జిలు నిఖిల్, పునీత్, సిద్ధార్థ, అజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ న్యూస్ ఛానల్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ హామీ



విశాఖపట్నం వార్త మిర్రర్ : రాష్ట్ర సీఎం, మంత్రి లోకేష్, ఐఎన్పీఆర్ కు సిఫార్సులు పంపిన ఎమ్మెల్యే పిల్లా శ్రీనివాస్ యూట్యూబ్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు ఎవరైతే వృత్తి పరంగా ఉపాధి పొందుతూ ప్రజాసేవ, సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారో వారందరికీ అక్రిడేషన్లు వచ్చేలా సహకరిస్తానని టిడిపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మంగళవారం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ (జై) యూనియన్ ప్రధాన కార్యదర్శి సంజయ్ రెడ్డి సారథ్యంలో ఆయనను కలిసిన జై యూనియన్ ప్రతినిధులు మాట్లాడారు. వివిధ పత్రికల్లో ఛానల్లో పనిచేసిన అనుభవంతో యూట్యూబ్ ను వేదికగా చేసుకొని న్యూస్ ఛానల్ ను నడుపుతున్న యూట్యూబ్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులకు వివిధ రాయితీలకోసం ,అక్రిడేషన్లు ఇప్పించాలని, ఇప్పటికే మంత్రి లోకేష్ కు నేరుగా వినతిపత్రం ఇవ్వడంతో పాటు, రిజిస్టర్ పోస్టు కూడా చేసినట్లు వివరించారు. ఈమేరకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో భూమికి పోషించిన యూట్యూబ్ జర్నలిస్టులకు కూడా అక్రిడియేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందని, సిఫార్సు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, టిడిపి అధ్యక్షులు వల్ల శ్రీనివాస్ లేఖ రాశారు. దీంతో పాటూ ఐ.ఎన్.పి.ఆర్ కు కూడా పలు సూచనలు ఇస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సిఫారసు తో పాటు పని జరగాలంటే యూనియన్ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈనేపథ్యంలో ఇటీవల వైజాగ్ వచ్చిన మంత్రి నారా లోకేష్ కు ఈ విషయంపై వినత పత్రం ఇవ్వడంతో పాటు, రిజిస్టర్ పోస్టులో రాష్ట్ర కార్యాలయానికి లేఖను అక్కడికక్కడే పంపారు. ముఖ్యమంత్రి దగ్గరికి ఈ సిఫారసు పత్రం వెళ్లినప్పటికీ, ఐ.ఎన్.పి.ఆర్ నుండి కూడా పూర్తి పనులు చేయించుకునే బాధ్యత తీసుకోవాలని అన్నారు. హౌస్ కమిటీలో ప్రతి ఒక్కరితో నేరుగా కలిసి మీరు అనుకున్న అక్రిడేషన్, విద్యార్థుల ఫీజులో రాయితీ సిఫర్స్ పత్రాలను అన్ని విభాగం నుండి దాటుకుంటూ క్యాబినెట్ కి వెళ్లే విధంగా జై సంఘ నాయకులు కృషి చేయాలని సూచించారు. ఒకప్పుడు మీడియారంగం ఏదో ఒకరి చేతిలో ఉండేది, కానీ నేడు అందరి చేతికి వచ్చిన ఈ నేపథ్యంలో సోషల్ మీడియా మరింత విస్తృత పరుచుకోవడంతో నేడు ప్రజలు కూడా ఆధరణ పెరగటం యూట్యూబ్ ద్వారానే ప్రపంచానికి తెలియజేస్తున్నారు. ఈ యూట్యూబ్ ఛానల్ ద్వారా న్యూస్ ప్రసారం చేసి, ప్రజాసేవలో భాగమైన జర్నలిస్ట్ లకు కూడా సంక్షేమం అందించాలని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబ్ రాష్ట్ర అధ్యక్షులు యువి రావ్ , జిల్లా సంఘాల జర్నలిస్ట్ నాయకులు, జర్నలిస్టులు విశాఖ జిల్లా అధ్యక్షులు యాకూబ్, ఉపాధ్యక్షులు గౌరీ నాయుడు, గాజువాక అధ్యక్షులు శంకర్, సెక్రటరీ సుధాకర్, రాష్ట్ర జిల్లాల కార్యవర్గ సభ్యులు రమేష్ చంద్ర, మూర్తి, సీనియర్ పాత్రికేయులు గోవింద్, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులపైకి తుపాకి గురిపెట్టిన తెలంగాణ గురించి మాట్లాడేది: శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్

వార్త మిర్రర్ శంషాబాద్ : తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారుల పైకి తుపాకులను గురిపెట్టిన నాయకులు నేడు తెలంగాణ ప్రజల అస్తిత్వం, తెలంగాణ బహుజనుల గురించి మాట్లాడడం వారికే చెల్లిందని శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ కార్యాలయంలో మనువు ఉన్న తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా, సీమాంధ్ర నాయకులతో చేతులు కలిపి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగారిచేందుకు ప్రయత్నించిన నాయకులు నేడు తెలంగాణ సంస్కృతి గురించి, ఉద్యమకారుల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహాని చూస్తే ఎవరికైనా ఏ భావన వస్తుందో అందరికీ తెలుసని, అభయాస్తమంటే ఏ పార్టీ గుర్తుతో మనము చర్చించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. నాడు మాజీ సీఎం కెసిఆర్ ఎంతోమంది మేధావులు, కళాకారులు, రచయితలు, సీనియర్ నాయకులు, ఉద్యమకారుల అభిప్రాయాలను, క్షుణ్ణంగా చర్చలు జరిపి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సంపద వంటి అంశాలు ప్రపంచానికి తెలిసే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఆవిష్కరిస్తే, నేటి నాయకులు తమ వ్యక్తిగత ప్రచారాల కోసం, తెలంగాణ ప్రజలకు ఇష్టం లేకున్నా, నియంత పోకడలను అవలంబిస్తూ, తెలంగాణ ప్రజలు బాధపడుతున్న, ప్రజలకు ఇష్టం లేకున్నా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని పేద మహిళగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ దీక్షతో అప్పటి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేస్తే, సీమాంధ్రులు, తెలంగాణ ద్రోహులు కుమ్మక్కై ఆ ప్రకటన వెనుకకు తీసుకునే విధంగా కుట్ర చేసింది నిజం కాదని ప్రశ్నించారు. డిసెంబర్ 9న ప్రకటన చేసిన అప్పటి ప్రభుత్వం ఆరోజున తెలంగాణ రాష్ట్రం ఇచ్చినట్లా? అని విమర్శించారు. డిసెంబర్ 9న రాష్ట్రం ఆవిర్భవించినట్లు హడావుడి చేస్తూ ఇదే రోజున సంబరాలు చేసుకోవాలని పాలకులు



పిలుపునివ్వడం దేనికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెలంగాణ ప్రజల గమనిస్తున్నారని, ఈ ప్రభుత్వం ఆవిష్కరించిన తెలంగాణ తల్లిని ఇక్కడి ప్రజలు కోరుకుంటలేరనే విషయాన్ని కాంగ్రెస్ సర్కారు గుర్తించాలని సూచించారు. మునుపటి తెలంగాణ తల్లిని ఇక్కడి ప్రజలు ఆరాధిస్తూ పూజలు చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో BRS సీనియర్ నాయకులు బురుకుంట సతీష్ , టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్చర్ల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, రాజశేఖర్ గౌడ్ చిన్న గండు రాజేందర్, చిన్న గుండు రాజేందర్, మల్చర్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి



దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్: దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న 4500 కోట్లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్డీఓ గారిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు పెండింగ్స్ స్కాలర్షిప్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసి చదువుకు దూరం చేసేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. దాంతో పాటు బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవన నిర్మాణం కనీస వసతులు ఏర్పాటు చేస్తూ విదేశీ విద్యకు 25 లక్షలు స్టైపాండ్ రూపంలో స్కాలర్షిప్లను ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్లో ప్రతి సంవత్సరానికి ప్రతి విద్యార్థికి 20వేల వరకు స్కాలర్షిప్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తావని హెచ్చరించారు. చోల్లేటి భాస్కరాచారి, కూరెళ్ళ కృష్ణ చారి,ఏకుల రాజారావు, కొండ లంతా, ఆల్ ఇండియా సైనిక్ టెల్ కన్వీనర్ జిల్లా రాములు, రెడ్డి కోటేష్ ,కానుగుల మోహన్, మాకం చంద్రమౌళి, తూటపల్లి శీను, పున్న వెంకటేష్,అంజి గౌడ్, ముసిని సత్యం, ప్రవీణ్, ప్రైవేట్ కళాశాల యజమాని తదితరులు పాల్గొన్నారు.



## హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని చంద్రగిరి (జంగాల) కాలనీ లో పుట్టుకతోనే కళ్ళు కనిపించకుండా ఇబ్బంది పడుతున్న అన్నా చెల్లెలు బిక్షపతి, శ్రీశైలమ్మ. గత కొంతకాలంగా ప్రభుత్వం అందజేసే పెన్షన్ డబ్బులతోనే వారిద్దరు జీవనం సాగిస్తుండగా వారికి కనీస వసతి గృహం లేక కాలనీలోనే గుడిసె వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. దేకాకుండా గత కొద్ది సంవత్సరాలుగా శ్రీశైలమ్మ పక్షవాతం తో బాధపడుతున్నారు. ఇదే విషయమై హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వారికి విషయం తెలియజేయగా వారు మానవతాధిక్వాదంతో స్పందిస్తూ వారికి 15 వేల రూపాయల నగదును అందజేస్తూ వారికి ఆసుపత్రిలో వైద్య సేవలను అందించడం జరిగింది. అంతేకాకుండా ఎంతో కొంత సామాజిక సేవతో పాటు పర్యావరణ రక్షణ కోసం కూడా ఆర్థిక సహాయం పొందిన వారితో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ బాధ్యతగా వారితో మొక్కను కూడా నాటించడం జరిగింది.



## అండర్ -19హ్యాండ్ బాల్ పోటీలలో ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని

నేరేడు గోమ్మూ డిసెంబర్ 10 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం నేరేడు గోమ్మూ మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బీసీ చదువుతున్న జి.సబిత ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే అండర్-19 హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.లాలు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లాలూ నాయక్ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలో ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు కళాశాలకు చెందిన విద్యార్థిని స్టేట్ లెవెల్ లో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అని వారు అన్నారు. ఆ పోటీలలో విజేతగా నిలిచి కళాశాలకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అదేవిధంగా ఫిజికల్ డైరెక్టర్ కె. శ్రీనును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థి జి.సబితకు కళాశాల అధ్యాపక బృందం తోటి విద్యార్థులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



## యువజన కాంగ్రెస్ నాయకుడు సరగండ్ల నరేష్ సహకారంతో NSUI ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

మండల కేంద్రానికి చెందిన NSUI నాయకులు చేపూరి సోమేశ్వర్ సాయి తండ్రి వెంకటేశ్వర్లు గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు సారగండ్ల నరేష్ సహకారంతో NSUI ఆధ్వర్యంలో 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో NSUI జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్ మండల అద్యక్షులు యాస సుభాష్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ నాయకులు గడ్డం హరీష్,కోరే హరీష్, దిగోజు భరత్, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి,ఉగ్గె ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.





## బేటి బచావో బేటి పడావో పథకం అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10 : మహిళ సాధికారత ఆద్వర్యం లో బేటి బచావో బేటి పడావో పథకం లోని భాగంగా, రాయికల్ లో జరుగుతున్న ధనలక్ష్మి మండల సమాఖ్య సమావేశం లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్ మరియు సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం, మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది,100,112,181,14567,1098,సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్, సీనియర్ సిటిజన్స్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం- శ్రీనివాస్ చక్రవర్తి,సీ.సీలు - సుజాత, కమల కుమారి, గంగమని, శ్రీనివాస్, డిహెచ్.ఈ.డబ్ల్యే స్టాఫ్, వివో, వివోఏ లు మహిళలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఆక్యుపంచర్ నేచర్ వైద్య శిబిరం

## వైద్య చికిత్స విధానాల్లో ఆక్కు పంక్చర్ వైద్య ప్రకృతి వరం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి







దేవరకొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ : వైద్య చికిత్స విధానాల్లో ఆక్కు పంక్చర్ వైద్య ప్రకృతి ఇచ్చిన గొప్ప వరమని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ పట్టణంలో మంగళవారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో డాక్టర్ పద్మ నేతృత్వంలో ఆక్యుపంచర్ నాచురోపతి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆక్యుపంచర్ నాచురోపతి ట్రీట్మెంట్ ద్వారా ఆయా ప్రాంతాలకు చెందిన 70 మంది రోగులకు ఆక్యుపంచర్ ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది. అనంతరం సహస్ర క్లబ్ అధ్యక్షురాలు శివపార్వతి మాట్లాడుతూ మానవ శరీరానికి వచ్చే ఆరోగ్య సమస్యలను సరి చేసుకోవడానికి ప్రకృతి ఇచ్చిన గొప్ప వరమే ఆక్యుపంచర్ నేచురోపతి అని ఆమె అన్నారు. పురాతనమైన ఆత్మ పంచర్ వైద్యం ద్వారా శరీరంలో వచ్చే ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులకు కూడా మందులు వాడకుండా తక్కువ ఖర్చుతో నయం చేయగలిగే గొప్ప వైద్యం ఆక్యుపంచరని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ ఎలాంటి మందులు వాడకుండా కేవలం అరచేతి పై ఉండే క్రషర్ పాయింట్స్ పై నొక్కడం ద్వారానే రోగాలు నయమవుతాయని ఆమె అన్నారు. వేల సంవత్సరాల క్రితమే పురాతన చరిత్ర కలిగిన వైద్య విధానమని ఆమె తెలిపారు. సాంప్రదాయ వాయిద్య విధానంగా ఆక్యుపంచర్ వైద్యంతో ఎలాంటి ఎలాంటి వ్యాధులను మేం చేసుకోవచ్చని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సహస్ర ట్రెజరర్ మిర్యాల మధుబాల వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ చాటర్ ప్రెసెంట్ పున్న శైలజ బీసీ జయలక్ష్మి డిసి మోర శ్రీదేవి వార్డెన్ కరుణశ్రీ నారని బాలమణి వనం జయ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 15న నిర్వహిస్తున్న జనజాతర బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

## సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపు



సిపిఎం జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 15 జరిగే జన జాతర బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చినారు. మంగళవారం ఆత్మకూరు మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామం మహాసభల జయప్రదం కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రజల పక్షాన సమం'శీలంగా ఉద్యమించింది సిపిఎం ఎర్రజెండాని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడినామని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి, ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ప్రజలు ఎర్రజెండాను అక్కున చేర్చుకొని ఆదరించి పోరాటాలలో కలిసి రావాలని కోరారు. ఈ నెల15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో సిపిఎం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 15న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో జిల్లా సమస్యలపై సమరభేరి మోగిస్తామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, మాజీ పార్లమెంటు సభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనమండలి సభ్యులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, వృత్తి దారులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని బిక్షం కొరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, కన్నబోయిన మల్లేశం, పొన్నం రాజమల్లు, ఉప్పల బిక్షం, మహిళా సంఘం అధ్యక్షురాలు పొన్నం అండాలు,పద్మ,రాంబాబు, కన్నబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై రేవంత్ ప్రభుత్వం మౌనం వీడాలి

## తెలంగాణ రాష్టంలో ఎస్సీ వర్గీకరణని వెంటనే అమలు చేయాలి







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 10 : చౌటుప్పల్ మండలం ఎమ్మార్పిఎస్ మండల కమిటీ సమావేశం ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్, ఎమ్ ఎస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్ధానికి సిద్ధం కావాలి అని పిలుపునిస్తూ ఎమ్మార్పిఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఎమ్మార్పిఎస్ చౌటుప్పల్ మండల కమిటి అధ్యక్షులుగా: బొడ్డు శ్రావణ్ మాదిగ మాదిగ ప్రధాన కార్యదర్శి:ఎర్ర గౌతమ్ మాదిగ, ఉపాధ్యక్షునిగా : చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, మున్సిపాలిటీ అధ్యక్షులు గా : ఎర్ర శంకర్ మాదిగ, కార్యదర్శిగా : గుడ్డెటి ప్రవీణ్ మాదిగ, సహాయ కార్యదర్శి : బొడ్డు గణేష్ మాదిగలతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు బోయ రాంచందర్ మాదిగ,బోయ దేవేందర్ మాదిగ,ఊదరి వెంకటేష్ మహాజన్,ఎంజెఎఫ్ నాయకులు ఆరుట్ల లింగ స్వామి మాదిగ,కట్టెల లింగ స్వామి మాదిగ,బోదుల గణేష్ మాదిగ,బోదుల స్వామి మాదిగ లు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమంలోని వయోవృద్ధు ఆశ్రమంలో చినుకని మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

## జన్మదినం పురస్కరించుకొని వయోవృద్ధులకు అన్న ప్రసాద వితరణ





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 10 : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండల పరిధిలోని పెద్ద కొండూరు గ్రామం నందు శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమంలోని వయోవృద్ధులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చినుకని మాధవి-మల్లేష్ యాదవ్ దంపతులచే నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పుట్టిన రోజులను విచ్చలవిడి ఖర్చులో కాకుండా ఎంతోమంది అభా గ్యులు తిండి లేక ఇబ్బంది పడుతున్నారని, పుట్టినరోజులు పెళ్లి రోజులను ఈ విధంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్, చినుకని యువరాజు మాజీ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ దుర్క కృష్ణ, మండల ఉపాధ్యక్షులు యేష బోయిన కృష్ణ,బూత్ అధ్యక్షులుమోర నాగేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కమిటీలను ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ , డిసెంబర్ 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన కమిటీ నియామకం చేయాలని వాటిని పాఠశాలలో ప్రదర్శన చేయాలని, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సివిల్ లిస్టు డిస్ప్లే చేయాలి మధ్యాహ్న భోజనం ప్రతిరోజు ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాలకు సమయానికి వెళ్లి పూర్తి సమయం పాఠశాలలో ఉండాలని సూచించారు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయితే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు ఎపిపిఎఆర్ ఐడి క్రియేట్ చేయాలన్నారు. సమావేశంలో మండల విద్యాధికారి లావూరిబాలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, కరుణాకర్ రెడ్డి ,మంగళ, ధర్మానాయక్ శ్రీనివాసరావు గణేష్ శిరీష గోపి పాల్గొన్నారు





మహ్మదాపూర్ , డిసెంబర్ 10:- (వార్త మిర్రర్) మహ్మదాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మరియు గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు,మరియు తాజా మాజీ MPTC భాస్కర్ రెడ్డి, గారు వారిని ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు శ్యామ్ గౌడ్,డీలర్ వెంకట స్వామి,పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు,గ్రామ యువత గద్వాల రాజు,అశోక్, SMC మాజీ చైర్మన్ లు,మరియు ZP ప్రదానోపాధ్యాయులు ఆనంద్,విజయ్ ,మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ఏడాది సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు అభినందనలు తెలిపిన నాయకులు

మిర్యాలగూడ డిసెంబర్ 20:- (వార్తామిర్రర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయవంతంగా మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిని సామాజిక కార్యకర్తలు కూరపాటి నరసింహారాజు, సరికొండ రుషికేశ్వర్రాజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లక్ష్మీ నరసింహస్వామి అభిషేక ప్రసాదాలను అందించి వారిని ఘనంగా సన్మానించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తీరుస్తూ మిర్యాలగూడను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జాజుల లింగంగౌడ్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు



## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 10 పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబామైన చాడ స్వామి ఇటీవల మృతి చెందరూ. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి చేతుల మీదుగా 5000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గాపతి నర్సయ్య, జినుకాల నర్సయ్య కన్నెబోయిన అగయ్య కొమ్ము రాజు,జన్నపాల శేఖర్ నరేష్,దండు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 వ తేదీన జరిగే సిపిఎం గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయండి

**భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా,ఎండి జహంగీర్**





వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 10 : చౌటుప్పల్ మున్సిపాలిటీలో డిసెంబర్ 15 16 17 తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుంది ఈ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15వ తేదీన జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని చౌటుప్పల్ పట్టణ కమిటీ ఆఫీసు నుండి చౌటుప్పల్ పట్టణం ప్రదర్శనగా తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. తదనంతరం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ మండల కమిటీల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ గారు మాట్లాడుతూ ఉద్యమాల పురిటినీళ్లు చౌటుప్పల లో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ మూడవ మహాసభ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న జరిగే గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా నాయకులు బట్టుపల్లి అనురాధ,ఎండి పాషా, బండారు నరసింహ,గంగాదేవి సైదులు,చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,చీర్క సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, దండ అరుణ్ కుమార్,పల్లె మధు కృష్ణ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య,అవ్వా రీ రామేశ్వరి, ఎండి రేష్మ,పల్లె శివ,తూర్పునూరి మల్లేశం,బొడ్డు రాజు, యు రమేష్, శ్రీను, రాగిరి కిష్టయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది..

# శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజ

**బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 10 : చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో మణికంఠ వెంచర్లో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల పట్టణానికి చెందిన బోనకుర్తి బాలచందర్ గురుస్వామి 18వ శబరిమల యాత్ర సందర్భంగా కన్నుల పండగ వేలాదిమంది అయ్యప్ప భక్తుల సమక్షంలో ఘనంగా మహా పడిపూజ శ్రీ అయ్యప్ప స్వామి పంచామృత అభిషేకములు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలచందర్ స్వామిని ఘనంగా స్వాములందరూ ఆశీర్వదించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ గురు స్వాములు తూర్పాటి శంకర్ గురుస్వామి, కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, ఉప్పు ఆంజనేయులు గురుస్వామి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి స్వామి చింతల సాయిలు స్వామి పందుల స్వామి గురు స్వామి, చెరుకు అశోక్ గౌడ్ గురు స్వామి, తూర్పునూరు నరసింహ గురు స్వామి, అంతటి రాము గౌడ్ గురు స్వామి, పెద్దగోని రమేష్ గౌడ్ స్వామి, సామ్రాట్ స్వామి రాజేష్ స్వామి సుక్క సుదర్శన్ స్వామి, వీరాచారి స్వామి పల్సర్ రమేష్ గురుస్వామి కామిశెట్టి శ్రీనివాస్ స్వామి పోల్దాసు నాగేష్ స్వామి, కందుల వెంకటేష్ స్వామి, దేశగోనిరాజు స్వామి, తిరందాసు జగన్నాథ్ స్వామి, బొంగు బాబు గౌడ్ స్వామి, తదితర అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు....

# లింగోజిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిలుస్తుంది


**మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 10 : చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి సభ్యత్వం నమోదు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా తెలుగుదేశం సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారు గతంలో లింగోజిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిలిచింది.సర్పంచులుగా ఎంపీటీసీ మెంబర్లుగా గెలిపించుకున్న ఇక్కడ తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు అందరూ కూడా విధిగా సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరడం జరిగినది. లింగోజిగూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఉన్నప్పుడే చాలావరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగినవని అన్నారు. కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ అధ్యక్షత వహించారు మండల వైస్ ప్రెసిడెంట్ నల్ల పర్వతాల యాదవ్,మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ,తేజ,మండల కార్యనిర్వాక కార్యదర్శి తడక కోటేశ్వర్, మున్సిపల్ ఉపాధ్యక్షులు బోసి నరసింహ, మాజీ అధ్యక్షులు ఎర్రగోని మలేష్ యాదవ్, మాజీ సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీమన్నారాయణ,మందారపు శ్రీనివాసరావు, బోదుల గణేష్,పర్ని శంకర్ రెడ్డి, గూడూరు నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వాలు మారినప్పుడు ప్రజల తలరాతలు మారాలి, కానీ తల్లుల విగ్రహాలు కాదు

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 10 : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళ వారం రోజు చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ తంగడపల్లి లో తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాలరాసే విధంగా అతిపెద్ద అపచారం చేసిన సందర్భంగా ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి, కానీ తల్లుల విగ్రహాలు కాదని అన్నారు. అంబేద్కర్ గారి ఆలోచనలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని, ఇది సమాజంలో విభజనకు కారణమవుతోందని తెలిపారు.“తెలంగాణ ప్రజల గౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ అన్యాయం, ప్రజాస్వామ్య మూల సూత్రాలకు విరుద్ధం. తెలంగాణ తల్లి స్ఫూర్తి అంటే నిస్వార్థ పోరాటం, త్యాగం, సమాజం కోసం కృషి. అలాంటి మూర్తిని కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోంది,” అని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఒకమాటగా చేర్చి, తెలంగాణ తల్లికి నిజమైన గౌరవం ఇవ్వాలని అన్నారు..మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగన ప్రతిమను తెలంగాణ తల్లి చేతిలో నుంచి మాయం చేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయమని అన్నారు. తెలంగాణ నా కోటి రథనాల వీణ అని మహాకవి దాశరథి అన్నట్టుగానే నాడు ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక మంది మేధావులు, తెలంగాణ ఆత్మబంధువుల సమక్షంలో ఉద్యమకాలంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లిని కేసీఆర్ మీద రాజకీయ కక్షతో తెలంగాణ మీద ఈసమెత్తు కూడా అవగాహన, సోయి లేని వ్యక్తి, నేడు కుట్రలు చేయడాన్ని తెలంగాణ సమాజం ఖండిస్తుంది అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మండలోజు దయాకర్ చారి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్,చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఉడుగు మల్లేష్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, కొత్త పర్వతాలు, అల్మాస్ పేట కిష్టయ్య ,తాడూరి పరమేష్, రాంరెడ్డి , ఎండి మున్నాభాయ్ ,ఎండి మునీర్, భగవత్ రెడ్డి, ఆర్ ముత్యాలు, రాజారాం, చింతల మైపాల్ రెడ్డి అరిగే కిష్టయ్య జిట్టా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని 32 గ్రామాల్లో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం రోజున రాయికల్ ఎంపీడీవో కార్యాలయంలో 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు రూ.5.87 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టారు. వీటిపై 11 రోజులపాటు 16 సామాజిక తనిఖీ బృందాలతో డిఆర్పీలు, ఎస్ఆర్పీ, విఎస్ఏ లు తనిఖీ చేశారు. ఇందులో రూ.లు 79,642 అవకతవకలు గుర్తించినట్లు అడిషనల్ డిఆర్డీవో మదన్మోహన్ తెలిపారు. అవకతవకలకు పాల్పడిన వారి నుండి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ కందుకూరి కృష్ణారెడ్డి, ఎంపీడీవో బింగి చిరంజీవి, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ సురేందర్ బాబు, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, ఎంపీవో సుష్మా, పిఆర్ ఏఈ సివి ప్రసాద్, ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్లు విజయ్, వీణ రాణి, కంప్యూటర్ ఆపరేటర్లు వేణు, అమర్, శేకర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు అండగా నేనుంటాను

**బిజెపి రాష్ట్ర నాయకులు..ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలన్నికి చెందిన నప్పరి దశరథం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వెంటనే రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షన సహాయం రూ”5000 రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కొమ్ము శ్రీనివాసులు, లక్ష్మణ్ కుమార్ గౌడ్, మేస్త్రి ఆంజనేయులు, పోలే ఆంజనేయులు (కిట్టు), బండి మల్లేష్, రాచకొండ గోపి, కృష్ణయ్య , తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి

కల్వకుర్తి డిసెంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలో పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న పోరాట యోధుడు , నిరుపేదల స్వేచ్ఛ, స్వాతంత్ర, సమానత్వం కోసం, పెత్తందారీ వ్యవస్థ పై రాజీలేని పోరాటం చేసిన పోరాట ధీరుడు , బహుజన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు, తెలంగాణ రాబిన్ హుడ్,పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా కల్వకుర్తిలో ముదిరాజ్ మహాసభ మరియు డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గౌడుగు బాల్ చందర్ ముదిరాజ్.ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మాజీ సర్పంచ్ బృందానంద్ కుమార్ మాట్లాడుతూ పండుగ సాయన్న పెత్తందారి వ్యవస్థ పై రాజీలేని పోరాటం చేసి బహుజన వర్గాల జీవితాలలో వెలుగులు నింపి ప్రజా వీరుడు పండుగ సాయన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జమ్మల శ్రీకాంత్ ముదిరాజ్. శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి. నీరటి చిన్న, ముదిరాజ్ సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు మందుల బాలయ్య, కుంభం చందు, నాని,కల్వకుర్తి అధ్యక్షులు కుంభం భీమయ్య, కార్యదర్శి శ్రీనివాసులు, కుంభం కృష్ణయ్య, ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు పొలం దాస్ రామస్వామి, తాడెం జంగయ్య,పుట్ట మల్లేష్, వెల్దండ వెంకటేష్, పుట్ట మల్లేష్, పుట్ట రాజశేఖర్, జీడిపల్లి శ్రీను,ఎడ్ల శివ,సురేషు, గుండె నాయక్, సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు,



## శ్రీ మాతా పోచమ్మ దేవాలయానికి విరాళాలు అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్: ఉప్పల వెంకటేష్**

కల్వకుర్తి డిసెంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ గత బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ మాతా పోచమ్మ దర్శించుకుని నూతన దేవాలయ నిర్మాణానికి రూ”1,51,000/- విరాళంగా ఇస్తానని ప్రకటించడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం అందులో రేపు ఆలయం భూమి పూజ సందర్భంగా రూ” 50,000 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య,ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం & బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్,హన్మ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహ,సత్యం, శ్రీనివాసులు, రాజశేఖర్, బాలస్వామి,రాజు, కిష్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను వేధిస్తున్న ఆయాల కొరత

**ఆయాలు లేని సెంటర్లు అంగన్వాడీ టీచర్ల అవస్థలు**

**వంట వార్పు అన్ని వారే చేసుకుంటున్న వైనం**

**సెంటర్లో నడవడంలో టీచర్ల కష్టాలు అన్ని ఇన్ని కావు**



కల్వకుర్తి,డిసెంబర్ 10,(వార్త మిర్రర్ కల్వకుర్తి ప్రతినిధి):- అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్లలోపు చిన్నారులు పరిచయంతో పాటు వారి ఎదుగుదలకు నాణ్యమైన పోషక ఆహారాలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నెలకొల్పి అందులో టీచర్లతో పాటు చూసేందుకు ఆయాలను కూడా నియమించింది.అయితే కల్వకుర్తి మండల వ్యాప్తంగా 70 అంగన్వాడి కేంద్రాలకు గాను వాటిలో 70 అంగన్వాడి సెంటర్ల గ్రామం 68 మంది అంగన్వాడి టీచర్లు ఉన్నారు. అంగన్వాడి సెంటర్ల కు రెండు అంగన్వాడి టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.అంగన్వాడి కేంద్రాలలో ఆయాలుగా 70 కేంద్రాలకు గాను 18 కేంద్రాలు ఆయాలు లేక ఖాళీగా ఉన్నాయి.52 కేంద్రాలలో ఆయాలు కొనసాగుతున్నారు. ఆయాలు లేని సెంటర్లో అంగన్వాడీ టీచర్ల వంటా వార్పు తామే చేస్తూ చిన్న పిల్లలకు ఆహారాన్ని అందిస్తూ అవస్థలు పడుతున్నారు. ఒక వైపు పిల్లలకు చదువు చెబుతూ మరోవైపు వంట చేయాల్సి రావడంతో తమకు ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు.

**పిల్లల చదువుకు దూరంగా..శుభ్రత కరువు**

ఆయాల కొరత కారణంగా గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పోషక ఆహారాలు అందించాల్సి రావడంతో పిల్లల చదువుకు దూరం అవుతున్నారని అంగన్వాడి సెంటర్లో శుభ్రత కూడా కొరవడిందని అంటున్నారు. దీనితో చదువు చెబుతూ, వంట చేస్తూ, పరిశుభ్రత పనులు చేస్తూ, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు అన్ని రకాల పౌష్టికాహారం అందించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయాలు లేని అంగన్వాడీ సెంటర్లలో వెంటనే ఆయాల నియమించి అంగన్వాడీ టీచర్ల పని భారాన్ని తగ్గించాలని చిన్న పిల్లలు తల్లిదండ్రులు గర్భిణీ స్త్రీలు కోరుతున్నారు.

**నోటిఫికేషన్ రాగానే ఆయాలను నియమిస్తాం**



కల్వకుర్తి మండలం వ్యాప్తంగా అంగన్వాడి లో 2 టీచర్ పోస్టులు 18 ఆయాలు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే కానీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఖాళీగా ఉన్న ఆయాలను, టీచర్లను భర్తీ చేస్తాం...

**- కల్వకుర్తి సిడిపిఓ భాగ్యమ్మ.**

# నిబద్ధతతో పనిచేసి లక్ష్యాలను సాధించాలి

**::: మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ చైర్మన్ జి దేవేందర్**







మందమర్రి డిసెంబర్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి : సింగరేణి ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసి కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ చైర్మన్ ఏరియా జనరల్ మేనేజర్ కోరారు మంగళవారం ఏరియాలోని కెకే 5 గనిని మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు సందర్శించి కార్మికులకు పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ గని ఉద్యోగులు సంస్థ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని, లక్ష్యాలను అధిగమించేందుకు పనితనాన్ని మెరుగు పరచుకొని లక్ష్యాలను చేరుకోవాలన్నారు. సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను వివరించారు. భూగర్భ,ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమం, ఆర్థిక విషయాలపై కార్మికులకు అవగాహన కల్పించారు.సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు,ముందున్న సవాళ్ళు,లక్ష్యాలను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, సలేంద్ర సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, డిజిఎం ఈఎండ్ఎం వై వెంకటరమణ, డిజిఎం ఎఫ్అండ్ఏ ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, డీజీఎం ఐఈడి రాజన్న, డివైపిఎం ఎండి ఆసిఫ్, కేకే-5 గని మేనేజర్ ప్రవీణ్ వి ఫాటింగ్, సేఫ్టీ ఆఫీసర్ రమేష్, సంక్షేమ అధికారి కార్తీక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు విరుద్ధం

**మున్సిపల్ చైర్మన్.. ఎడ్మ సత్యం**



కల్వకుర్తి డిసెంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడాని నిరసిస్తూ కల్వకుర్తిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీ ర్యాలీ ద్వారా తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు,అనంతరం తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ నేతలు పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే అందుకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చడం సరికాదన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన విగ్రహం సాధారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ శ్రీశైలం వైస్ చైర్మన్ షాహెద్ కౌన్సిలర్లు సూర్య ప్రకాష్ బొజి రెడ్డి సైదులు గౌడ్ బావాండ్ల మధు తహెర్ అలి నూనె శ్రీను మాజీ సర్పంచులు వెంకటయ్య గౌడ్, ఎముక జంగయ్య,రాములు గోపి మరోజు మధు బాలయ్య లింగం కిషోర్ మల్లేష్ కల్వకుర్తి మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ఉల్లంగణ అత్యంత ప్రమాదకరం

**::: సుంకిరెడ్డి నారాయణరెడ్డి**






మిర్యాలగూడ, డిసెంబర్ 10:-( వార్త మిర్రర్) : మానవ హక్కుల ఉల్లంఘన ఏ దేశానికైనా ప్రమాదకరమని ప్రముఖ సాహితి వేత్త కవి సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఎంజి యూనివర్సిటీలోని తెలుగు డిపార్ట్మెంట్ విద్యార్థులకు మోత్కూరు శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్త గా విచ్చేసిన సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల చరిత్రను ఒకసారి పరిశీలించినట్లయితే అనేక అనేక యుద్ధాలకు సమస్యలకు మూల కారణం మానవ హక్కుల ఉల్లంఘనే నని రాచరిక వ్యవస్థనుండి నేటి వరకు పరిశీలించినట్లయితే అణువణువున మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. సమూహ సెక్యులర్ రైటర్స్ పురం తొలి రాష్ట్ర మహాసభ ఈనెల 14న మహబూబ్ నగర్ లో నిర్వహించనున్న ట్లు సంస్థ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ తెలిపారు. తదనంతరం ఆర్ట్స్ కళాశాల తెలుగు డిపార్ట్ మెంట్ విద్యార్థులు అధ్యాపకులు రచయితలు సమూహ రైటర్స్ ఫోరం రాష్ట్ర మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలోఅధ్యాపకులు అనిత, అరుణ జ్యోతి, సత్యనారాయణ రెడ్డి నరసింహ జనవిజ్ఞాన వేదిక కొండల్ రెడ్డి కందుకూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ మాతా పోచమ్మ దేవాలయానికి విరాళాలు అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు**

**మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్: ఉప్పల వెంకటేష్**

కల్వకుర్తి డిసెంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ గత బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ మాతా పోచమ్మ దర్శించుకుని నూతన దేవాలయ నిర్మాణానికి రూ" 1,51,000/- విరాళంగా ఇస్తానని ప్రకటించడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం అందులో రేపు ఆలయం భూమి పూజ సందర్భంగా రూ" 50,000 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందించడం జరిగింది. తల కొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య,ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం & బిఆర్ఎస్వి కల్వ కుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్,హన్మ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహ,సత్యం, శ్రీనివాసులు, రాజశేఖర్, బాలస్వామి,రాజు, కిష్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పండుగ సాయన్న వీర చరిత్ర మరువలేనిది

**::: మత్స్య సహకార సంఘం అధ్యక్షులు.. యం శ్రీనివాసులు**

కల్వకుర్తి డిసెంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలో పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న పోరాట యోధుడు నిరుపేదల స్వేచ్ఛ,స్వాతంత్ర, సమానత్వం కోసం,పెత్తందారీ వ్యవస్థ పై రాజీలేని పోరాటం చేసిన పోరాట ధీరుడు బహుజన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు, తెలంగాణ రాబిన్ హుడ్,పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా కల్వకుర్తిలో ముదిరాజ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మత్స్య సహకార సంఘం అధ్యక్షులు యం శ్రీనివాసులు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న పెత్తందారి వ్యవస్థ పై రాజీలేని పోరాటం చేసి బహుజన వర్గాల జీవితాలలో వెలుగులు నింపి ప్రజా వీరుడు పండుగ సాయన్న అన్ని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు యం శ్రీనివాసులు,గొడుగు భానుచందర్,గొర్ల కృష్ణయ్య, గొర్ల శంకర్ , గొర్ల బందిగయ్య, ఆంజనేయులు, తిరుపతయ్య, పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**::: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాం చందర్ -**

మందమర్రి డిసెంబర్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాం చందర్ కోరారు. సారంగపల్లి గ్రామానికి చెందిన శెట్టి వనితకు మంజూరైన 19000/ రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి అందచేశారు. మాజీ సర్పంచులు ఒడ్నాల కొమురయ్య, రాచకొండ కమల మనోహర్ రావు, కాంగ్రెస్ నాయకులు రాయమల్లు, కొట్రంగి పున్నం,లు పాల్గొన్నారు.

## ఏఐలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

**సిలికాన్ సిటీనే హైదరాబాద్‌కు రప్పిస్తాం**

**పరిశోధన, అభివృద్ధి రంగాలకు అనువైన ప్రదేశం: మంత్రి దుద్దిళ్ల**

హైదరాబాద్, ఘట్‌కేసర్, డిసెంబరు 10 : మౌలిక వసతులు, ప్రతిభావంతులైన మానవ వనరులు సమృద్ధిగా అందుబాటులో ఉన్న హైదరాబాద్ నగరాన్ని కృత్రిమ మేథ(ఏఐ) రంగంలో ప్రపంచ గమ్యస్థానంగా అభివృద్ధి చేయగలిగామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూఎసఐబీసీ), తెలంగాణ రాష్ట్రం మధ్య మంగళవారం సచివాలయంలో జరిగిన ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామ్య కార్యక్రమంలో భాగంగా ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచంలోని దిగ్గజ ఐటీ, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ జీసీసీలు ఇక్కడ ఉన్నాయని, భవిష్యత్తులో సిలికాన్ సిటీనే హైదరాబాద్‌కు రప్పించాలన్న సంకల్పం తమకుందని వివరించారు. ఇక్కడ పరిశోధన, అభివృద్ధి రంగాలకు కూడా అనువైన వాతావరణం ఉందని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడంలో హైదరాబాద్‌ను భాగస్వామిగా చేయాలని కోరారు. ఏఐ రంగంలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉండేందుకు 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏరో స్పేస్, డిఫెన్స్, విద్యుత్తు, బ్యాంకింగ్, పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించి హైదరాబాద్‌లో అత్యంత అనుకూల వాతావరణం నెలకొల్పామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, యుఎసఐబీసీ ఎండీ రాహుల్ శర్మ, సీనియర్ డైరెక్టర్ ఆదిత్య కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మునిసిపాలిటీ కొండాపూర్‌లో హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్(హెచ్ఏఎల్) ఆధ్వర్యంలో రూ.7.94 కోట్ల సీఎసఆర్ నిధులతో నిర్మించిన ఐటీఐ మహిళా కళాశాల ప్రారంభోత్సవం, ఘట్‌కేసర్‌లోని గురుకుల కళాశాలలో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





మిర్యాలగూడ డిసెంబర్ 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణను మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ మంగళవారం పరిశీలించారు. అశోక్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇస్లాంపుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం, ఎన్ఎస్పి క్యాంపు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండుతున్న తీరును అన్నం కూరలను పరిశీలించారు. నిర్వహణను పరిశీలించి విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మేను ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం వడ్డించాలని కోరారు. ఆయన వెంట టీపిఓ సోమయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.

# ప్రభుత్వాలు మారినప్పుడు ప్రజల తలరాతలు మారాలి, కానీ తల్లుల విగ్రహాలు కాదు

## జగిత్యాల తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతా సురేష్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10 : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళ వారం రోజు రాయికల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతా సురేష్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాలరాసే విధంగా అతిపెద్ద అపచారం చేసిన సందర్భంగా ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి, కానీ తల్లుల విగ్రహాలు కాదని అన్నారు. మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగన ప్రతిమను తెలంగాణ తల్లి చేతిలో నుంచి మాయం చేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయమని అన్నారు. తెలంగాణ నా కోటి రథనాల వీణ అని మహాకవి దాశరథి అన్నట్టుగానే నాడు ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక మంది మేధావులు, తెలంగాణ ఆత్మబంధువుల సమక్షంలో ఉద్యమకాలంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లిని కేసీఆర్ మీద రాజకీయ కక్షతో తెలంగాణ మీద ఈసమెత్తు కూడా అవగాహన, సోయి లేని వ్యక్తి, నేడు కుట్రలు చేయడాన్ని తెలంగాణ సమాజం ఖండిస్తుంది అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, మాజీ ఏ.ఎం.సి ఛైర్మన్ మారంపెల్లి రాణి, మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు, పట్టణ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్, సాయి కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు సురేందర్ నాయక్, కొల్లూరి వేణు, మోర వెంకటేష్, కంటే గంగారాం, దొంతి నాగరాజు, నీరటి శ్రీను, రమాపతిరావు, సంతోష్ రావు, బాబా, రాంచంద్రం, సోహైల్, కొంపెల్లి రాజమౌళి, రాజేందర్ గౌడ్, గంగారెడ్డి , బాబ్లు, రొట్టె శ్రీనివాస్, లక్ష్మీ, మూజాహిత్, వెంకటేష్ నాయక్, సోమన్న, కుమార్, చంద్ర గౌడ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

## రామకృష్ణ ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 10 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేట జిల్లాలో జరగనున్నాయి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ, ప్రభుత్వాలు మారిన ప్రభుత్వాల తీరు మారలేదు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు తీరలేదు అని విమర్శించారు. వ్యవస్థా పరివర్తనం ఎజెండాతో ఈ యొక్క 43వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని తెలియజేశారు. ప్రభుత్వంలో విద్యార్థులకు నిరుద్యోగులకు తీరని అన్యాయాలు జరిగాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల కే తప్ప అమలుకు నోచుకోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వము ప్రజా పాలన విజయవంతంగా సంవత్సరం గడిచిందని, విజయోత్సవాలు చేసుకోవడమే కాదు విద్యార్థులకు, నిరుద్యోగులకు సమాజంలో ఉన్న సమస్యల పట్ల నిరంతరం యువత బానిసగా మారుతున్న డ్రగ్స్ మత్తు మాదక ద్రవ్యాల పట్ల నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాబట్టి గత ప్రభుత్వం వలె ఈ ప్రభుత్వం విఫలమైందని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేని చేతగాని ప్రభుత్వమని సిగ్గుచేటని ఆరోపించారు. సిద్దిపేటలో జరగబోయే రాష్ట్ర మహాసభలలో విద్యారంగ సమస్యలు సమాజంలో నెలకొన్న సమస్యల పట్ల తీర్మానాలు చేయడం జరుగుతుందని, అందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి పాల్గొని విద్యారంగంలో చేయాల్సిన మార్పుల గురించి మాట్లాడటం జరుగుతుంది. కావున ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ పాల్గొనాలని, సిద్దిపేటలో జరిగే ఈ రాష్ట్ర 43 మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాజు, జోనల్ ఇన్చార్జిలు నిఖిల్, పునీత్, సిద్ధార్థ, అజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా నర్వేకర్

## ఏకగ్రీవం కానున్న బీజేపీ నేత ఎన్నిక.

## డిప్యూటీ స్పీకర్ పదవిని తమకివ్వాలంటున్న ఎంవీఏ



ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీకి చెందిన రాహుల్ నర్వేకర్ ఏకగ్రీవ ఎన్నికకు రంగం సిద్ధమైంది. నర్వేకర్ ఆదివారం సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలు షిండే, అజిత్‌లతో కలిసి అసెంబ్లీ కార్యదర్శి జితేంద్ర భోలెకు నామినేషన్ పత్రాలను అందజేశారు. స్పీకర్ పదవికి పోటీ పడరాదన్న ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) నిర్ణయంతో నర్వేకర్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. సోమవారం అసెంబ్లీలో బలపరీక్ష అనంతరం స్పీకర్ ఎన్నికపై నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశముంది. అనంతరం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శాసనసభ, శాసనమండలి సభ్యులతో జరిగే ఉమ్మడి సమావేశంలో ప్రసంగిస్తారు. అదేవిధంగా, ప్రొటోకాల్ ప్రకారం డిప్యూటీ స్పీకర్ పదవిని తమ కూటమిలోని పార్టీలకు వదిలేయాలని ఎంవీఏ నేతలు ఆదివారం సీఎం ఫడ్నవీస్‌ను కలిసి కోరారు. ప్రతిపక్ష నేత పదవిని కూడా ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇటీవలి ఎన్నికల్లో అసెంబ్లీలోని 288 సీట్లకుగాను మహాయుతి 230 స్థానాలను గెల్చుకోవడం తెల్సిందే. ముంబైలోని కొలాబా నుంచి మళ్లీ ఎన్నికైన రాహుల్ నర్వేకర్ గత 14వ అసెంబ్లీ స్పీకర్‌గా రెండున్నరేళ్లపాటు కొనసాగారు. ఆ సమయంలో శివసేన, ఎన్‌సీపీ చీలిక వర్గాల వ్యవహారంపై మహాయుతి ప్రభుత్వానికి అనుకూలంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**శివసేన(షిండే)కు 11 మంత్రి పదవులు!**

మహారాష్ట్రలో మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైంది. అతిత్వరలో విస్తరణ ఉంటుందని మహాయుతి ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కూటమిలో కీలక భగస్వామి అయిన శివసేన(షిండే)కు 11 మంత్రి పదవులు దక్కనున్నట్లు సమాచారం. ఆ పార్టీ నేత ఏక్‌నాథ్ షిండే ఇప్పటికే ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. కీలక శాఖలు ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. శివసేన(షిండే) నుంచి మంత్రులుగా ప్రమాణం చేసేవారిలో ఆరుగురు మాజీ మంత్రులే ఉంటారని సమాచారం. కొత్తగా ఐదుగురికి మంత్రి యోగం పట్టబోతున్నట్లు తెలుస్తోంది. కనీసం 13 మంత్రి పదవులు కావాలని శివసేన(షిండే) డిమాండ్ చేయగా 11 పదవులకు బీజేపీ అంగీకరించినట్లు సమాచారం.



# కొంతకాలంగా అస్వస్థకు గురైన గొల్లూరి చంద్రయ్యసాగర్‌ను పరామర్శించిన యాదాద్రి జిల్లా సగర సంఘం అధ్యక్షులు బూరుగుపల్లి నరసింహ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని సగర సంఘం కోశాధికారి గొల్లూరి చంద్రయ్య గత కొన్ని రోజులుగా అస్వస్థకు గురికావడంతో యాదాద్రి భువనగిరి జిల్లా సగర సంఘం అధ్యక్షులు బురుగుపల్లి నరసింహ సగర, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సమయానికి మందులు వాడి త్వరగా కోలుకొని సగర సంఘానికి తిరిగి తన సేవలు ప్రారంభించాలని గోల్లూరి చంద్రయ్యతో అన్నారు, ఈ కార్యక్రమంలో భగీరథ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్, రాష్ట్ర నాయకులు గొల్లూరి రాములు సాగర్, బంగారం వెంకటేష్ సాగర్, అర్జున సగర, భాకారం కృష్ణయ్య సగర, ఎదుటి కృష్ణ సగర, గొల్లూరి బిక్షమయ్య సగర, కల్లెట్ల నాగరాజ్ సగర తదితరులు గొల్లూరి చంద్రయ్యని పరామర్శించారు



# ఆడబిడ్డల సంస్కృతిక వారసత్వాన్ని కనుమరుగు చేయడమే కాంగ్రెస్ సిద్ధాంతం-జనగం పాండు

## విగ్రహాలు మారిస్తే తెలంగాణ చరిత్ర మారదు- డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్ర నిర్మాణంలో పాల్గొనని వారు మొదట చేయాలనుకునే పని చరిత్రను చెరిపేయాలనుకోవడం. అది కుదరని పక్షంలో దానిని వక్రీకరించడం. ఇప్పుడు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పనులు ఇదే పట్టుబట్టి మరి తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చే దుసాక్షానికి పూనుకున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఇక్కడి సంస్కృతి ప్రతి సందర్భంలో తెలంగాణకి సొంతమైన మట్టి వాసనల పరిమళం బతుకమ్మను ఇప్పుడు విగ్రహం నుంచి తొలగించడం హేమమైన చర్య అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాజ్ గ్రామ ప్రజలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# తెలంగాణ తల్లిని అగౌరపరిచిన కాంగ్రెస్ పార్టీ : సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 10 : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.యస్ రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశానుసారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు నందు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ కవులు, కళాకారులు, ఉద్యమకారుల ప్రతీకే తెలంగాణ తల్లి ఉండగా కాంగ్రెస్ తల్లిని తెచ్చి సెక్రటేరియట్లో ప్రతిష్టించి తెలంగాణ తల్లి నీ అగౌరపరచారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం నేడు తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా చెప్పాలి అంటే అమలు కాని హామీలు ఇచ్చి ప్రజల్ని మభ్య పెట్టడానికి ప్రజల్ని తప్పుదోవ పట్టించడానికి కాలక్షేపం కోసం మాత్రమే ఈ నాటకం అని సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం ప్రజలకు ఏదో చేస్తారని ఆశించి ప్రజలు అనుకుంటే కానీ ప్రభుత్వం మాత్రం ఎంతసేపు కేసీఆర్ మార్క్ మాత్రమే తొలగించడానికి కంకణం కట్టుకొని పరిపాలన నడిపిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్, తీగల విక్రమ్ రెడ్డి ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్లు,కో- అప్షన్ సభ్యులు బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉద్యమకారులు,అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.